


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, శుక్రవారం 17-09-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 07 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### హౌసింగ్ రుణాలు తీసుకున్న వారికి

# వన్‌టైం సెటిల్‌మెంట్

**39 అంశాలపై సుదీర్ఘమైన చర్చతో పాటు పలు అంశాలపై తీర్మానాలు**

**కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**



అమరావతి: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. పలు నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర మంత్రివర్గ భేటీ జరిగింది. ఈ సమావేశంలో 39 అంశాలపై కేబినెట్ చర్చించింది. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది.

**మంత్రి మండలి సమావేశం- ముఖ్యమైన నిర్ణయాలు**

ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌లో రుణాలు తీసుకున్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ పథకాన్ని ఆమోదించిన రాష్ట్ర మంత్రివర్గం వన్‌టైం సెటిల్‌మెంట్‌లో చెల్లింపులు చేసిన పూర్తి హక్కులను దాఖలు పరచనున్న ప్రభుత్వం వడ్డీరేట్లు, ప్రిన్సిపల్ అమౌంట్ల భారం తదితర అంశాలు కారణంగా దీర్ఘకాలంలో పెండింగులో బకాయిలు వీరికి ఊరటనిచ్చేలా వన్‌టైం సెటిల్‌మెంట్‌ను తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణాలు పొందిన వారిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు రూ.10వేలు, మున్సిపాల్టీకి చెందిన వారు రూ.15వేలు, అర్బన్ ప్రాంతాలకు చెందిన వారు రూ.20వేలు చెల్లింపును వన్‌టైం సెటిల్‌మెంట్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం అలాగే హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుని, ఒకవేళ ఆ ఇల్లు ఎవరికైనా అమ్మిన పక్షంలో.. ప్రస్తుతం ఆ ఇంటిని కొనుగోలుచేసిన, అర్హత ఉన్నవారు గ్రామీణ ప్రాంతాలలో రూ. 20వేలు, మున్సిపాల్టీల్లో రూ.30వేలు, కార్పొరేషన్‌లలో రూ.40వేలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద కడితే సరిపోతుంది. అలాగే హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకోకుండా ఇల్లుకట్టుకుంటే.. వారికి ప్రభుత్వం ఉచితంగా హక్కులు

తరువాయి 7లో..

### రాష్ట్రంలో మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి : సీఎం జగన్మోహన్ రెడ్డి

అమరావతి : రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు చేపట్టాలని మంత్రులను సీఎం జగన్ ఆదేశించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పర్యటించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జగన్ సూచించారు. సుదీర్ఘంగా సాగిన కేబినెట్ సమావేశం ముగిసింది. సమావేశంలో జగన్ మాట్లాడారు. పెన్షన్ల కోత విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సీఎం సూచించారు. అర్హులకు మేలు జరిగేలా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని ప్రజలకు వివరించాలని జగన్ ఆదేశించారు. ధనికులను కూడా పెన్షన్ లబ్ధిదారుల జాబితాలో గత టీడీపీ ప్రభుత్వం చేర్చిందన్నారు. అర్హులకు గత టీడీపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. విద్యుత్ భారం కూడా గత ప్రభుత్వానిదేనని మంత్రులు అన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేలా క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని మంత్రులను సీఎం ఆదేశించారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు

# గ్రీన్‌సిగ్నల్



అమరావతి: ఏపీలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రాష్ట్ర హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించవచ్చని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే గోస్వామి, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ ఎన్నికలను సమర్థించిన ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను తోసిపుచ్చింది.

ఈ ఏడాది ఏప్రిల్ 1న ఎస్‌ఈసీ నీలం సాహ్ని ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా ఏప్రిల్ 8న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి మే 21న తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. పోలింగ్ తేదీకి నాలుగు వారాల ముందు ఎన్నికల కోడ్ విధించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా నోటిఫికేషన్ ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ఎక్కడైతే ఆగిందో అక్కడి నుంచి నిర్వహించేందుకు తాజాగా నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి పోలింగ్ తేదీకి నాలుగు వారాల ముందు తిరిగి ఎన్నికల కోడ్ విధించాలని స్పష్టంచేశారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఎస్‌ఈసీ, ఎన్నికల్లో పోటీ చేసిన కొందరు హైకోర్టులో అప్పీళ్లు వేశారు. వాటిపై ఆగస్టు 5న విచారణ జరిపిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఓట్ల లెక్కింపునకు పచ్చజెండా ఊపుతూ ఈరోజు తీర్పును వెల్లడించింది.

### గంజాయి కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను

# త్వరితగతిన అరెస్టు చేయాలి

- కేసుల దర్యాప్తు లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించండి
- తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులపై పిడియాక్ట్ నమోదు చేయాలి
- జిల్లా పోలీస్ రివ్యూ లో ఎస్‌పి బొడ్డేపల్లి కృష్ణారావు



విశాఖపట్నం రూరల్ : గంజాయి 2020 & 2021 సంత్సరం సంబంధించిన కేసులపై జిల్లా పోలీసు కార్యాలయంలో రివ్యూ నిర్వహించిన జిల్లా ఎస్ పి బొడ్డేపల్లి కృష్ణారావు గంజాయి పట్టుకొని, నిందితులను అరెస్టు, కేసులు నమోదుతో సరిపోయింది అనుకోవొద్దు, ఆ

తరువాయి 2లో..

### నేడు శుక్రవారం “డ్రై డే” పాటించాలి

**- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన**




విశాఖపట్నం :- నేడు శుక్రవారం “డ్రై డే” పాటించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలకు సూచించారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి బోండాలు, టైర్లు, ప్లాస్టిక్ సీసాలు వంటివి ఉంచరాదని, పూల కుండీలులో, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో ట్రేలో ఉన్న నీరు ఎప్పటికప్పుడు తొలగించాలని, త్రాగునీరుపై మూతలు సరిగా పెట్టాలని సూచించారు. ఇంట్లోనూ, పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమతెరలు వాడాలని కమిషనర్ తెలిపారు. ఈ “డ్రై డే” కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మలేరియా సిబ్బంది, వార్డు

### మూలధన వ్యయంలో దేశంలోనే

# అత్యుత్తమ ప్రగతి సాధించిన ఏపి

- కేంద్ర హోం శాఖకు చెందిన జాతీయ క్రైం రికార్డ్ బ్యూరో వార్షిక నేవేదిక-2020 ప్రకారం రాష్ట్రంలో తగ్గిన నేరాల సంఖ్య
- విశాఖ ఎంపీ ఎంవివి సత్యన్నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు, విశాఖ అభివద్ధిలో ఎం.వి.వి. కృషి ప్రశంసనీయం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి

విశాఖపట్నం : కేంద్ర ఆర్థిక శాఖ నిర్ధారించిన లక్ష్య సాధనలో రాష్ట్రం టాప్ లో నిలిచిందని ప్రస్థుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏపి ప్రబుత్వం మూలధన వ్యయంలో అత్యుత్యమ ప్రగతి సాధించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లఢించారు. మూలధన వ్యయంలో ఏపి అత్యుత్తమ ప్రగతి సాధించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లఢించిందని పేర్కొన్నారు. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించే ఖర్చులను మూలధన వ్యయం అంటారని, ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుచూపుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రబుత్వం సాదించిన ఈ ప్రగతితో మరింత వృద్ధి కోసం రాష్ట్రానికి ప్రోత్సాహకం లభించనుందని అదనంగా 2655 కోట్ల రూపాయల మేర రుణానికి వెసులు బాటు కలగనుందని అన్నారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదిక



2020 ప్రకారం రాష్ట్రంలో క్రైం రేటు తగ్గిందని, 2019 సంవత్సరంతో పోల్చుకుంటే 2020లో నేరాలు 15% తగ్గాయని, 2018తో పోల్చుకుంటే 20% క్రైంరేటు తగ్గిందని కేంద్ర హోం శాఖకు చెందిన ఎన్ సి ఆర్ బి వార్షిక నేవేదిక వెల్లఢించిదని పేర్కొన్నారు. నేరాల నియత్రణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి, ఏపి పోలీసులు పనితీరుకు

తరువాయి 2లో..

# పరిషత్ ఎన్నికల కౌంటింగ్ కు సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున




విశాఖపట్నం : జిల్లాలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఎప్పుడు జరిగినా అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై అత్యవసరంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ హాల్స్ పరిస్థితి, సామాగ్రి, స్ట్రాంగ్ రూములు సంబంధిత ఆర్ వో లు ఏ ఆర్ వో లు వెంటనే తనిఖీ చేసుకొని పరిస్థితులపై పరిశీలన చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణా తరగతుల నిర్వహణ, కౌంటింగ్ కు ముందుగా తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ

తరువాయి 2లో..






# వేలిముద్రల సేకరణకు డ్వాక్రా మహిళ నిరీక్షణ...



విశాఖపట్నం : డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న మహిళల వేలి ముద్రలు తీసుకునే ప్రక్రియతో గురువారం 53 వ వార్డు జీవీఎంసీ వార్డు కార్యలయంలో నిర్వహించారు. ఈక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున క్యూ కట్టారు .దింతో కేంద్రం వద్ద రద్దీ సంతరించుకుంది. ఏడాదికి కనీసంగా రెండు మూడు పర్యాయాలైనా ఇదే తరహాలో వేలిముద్రలు తీసుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు కొవిడ్ భయం ఉన్నా... తరచూ ఇలా ఒకేచోటకు ఎక్కువ మందిని రమ్మని పిలవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా డ్వాక్ర గ్రూప్ లకు సంబందించి ఆర్.పిలు స్పందించడం లేదని వాపోతున్నారు . స్పష్ట మైన సమచారమివ్వకపోవడంతో గత రెండు రోజుల నుండి వార్డు కార్యాలయాల చూట్టు తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . తీర సంబంధిత సిబ్బంది అందుబాటులోకి వచ్చిన వేలి ముద్రలు సేకరించే "డివైజ్ ' అందు బాటులో లేవని ఒక్క డీవైజ్ తో వేలి ముద్రలు సేకరిస్తూవుండటంతో కార్యలయం వద్ద నిరీక్షిస్తున్నామని డ్వాక్ర మహిళలు ఆరోపిస్తున్నారు.

ఇంటింటా వేలిము ద్రలు సేకరిస్తే బావుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

## 6వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ ప్రియాంక



మధురవాడ : ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని 6వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ ప్రియాంక అన్నారు, గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆమె రేవళ్లపాలెం లో గల 43 వ వార్డు సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు మరియు పనితీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, ఒక ఆశయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేశారని దానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లి అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలు అందేలా వాలంటీర్లు, వార్డు సచివాలయ సిబ్బంది కృషి చెయ్యాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగరాల చైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ, వార్డు అధ్యక్షుడు అప్పలరాజు, గాదె రోసి రెడ్డి, పిల్ల రమణ, వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18 న జాబ్ మేళా...



కంచరపాలెం : విశాఖ లోని ఫ్లిప్ కార్ట్ సంస్థలో డెలివరీ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఎంపిక కొరకు విశాఖపట్నం, కంచరపాలెం లోని జిల్లా ఉపాధి కార్యాలయం ఈనెల 18 న జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి (క్లైరికల్), సిహెచ్. సుబ్బి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు . శనివారం ఉదయం 10.00 గం. లకు జాబ్ మేళ నిర్వహిస్తునట్లు వెల్లడించారు . ఉద్యోగాలకు సంబందించి దొండపర్తి ఏరియా లో 50 ఖాళీలు, గాజువాక ఏరియా లో 50 ఖాళీలు, అనకాపల్లి ఏరియా లో 50 ఖాళీలు ఆగనంపూడి ఏరియా లో 50 ఖాళీలు మొత్తం 200 ఖాళీలకు అర్హత గల అభ్యర్థుల ఎంపిక జరుగుతోందన్నారు . ఫ్లిప్ కార్ట్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ కు సంబందించి టెన్త్ పాస్ మరియు అభ్యర్థులకు ద్విచక్ర వాహనం తో పాటు లైసెన్సు కలిగి ఉండాలన్నారు .అర్హతల కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ncs.gov.in వెబ్ సైటు నందు తమ పేర్లను నమోదు చేసుకొని తేది : 18 వ తేది శనివారం ఉదయం 10.00 గం. లకు జరుగు జాబ్ మేళకు హాజరు కావలని కోరారు.

## నేడు శుక్రవారం "డ్రై డే" పాటించాలి

ప్రత్యేక అధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు మొదలగు వారందరినీ పాల్గొనేటట్లు చేసి "డ్రై డే" కార్యక్రమం విజయవంతం అయ్యేటట్లు చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

ప్రతీ ఇంటికి అతికించబడిన స్టిక్కర్లపై మలేరియా సిబ్బంది సంతకం చేసి, సందర్శించినట్లు ఇంటి నివాసితులచే సంతకం చేయించాలని ఆదేశించారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..




కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం పరిధి అబీడ్ నగర్ 11 కేవి ఫీడర్ నందు చెట్ల తొలగింపు కారణంగా 17 వ తేధి శుక్రవారం ఉదయం 9 నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరపర నిలిపి వేస్తునట్లు జోన్ - 1 ఈ .ఈ జి సత్యనారయణ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈమేరకు అబీడ్ నగర్, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్ , షాదీఖాన ఏరియా, ముస్లిం తాటిచెట్లపాలెం నందు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలియజేసారు . వినియోగదారులు సహకరించాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

# స్పందన పిర్యాదుపై విచారణ



విశాఖపట్నం : ఇటివలే తమ గ్రామంలో మస్జీద్ స్థలం ఆక్రమించేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని తమ మస్జీద్ కు సంబందించి పూర్తి విచారణ చేపట్టాలని జీవీఎంసీ 53 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ ప్రజలు సంతకాల సేకరణ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. దీనిపై గోపాలపట్నం రెవిన్యూ ఇనస్పెక్టర్ లక్ష్మి గురువారం జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతంలో గురువారం విచారణ చేపట్టారు. తమ గ్రామం సర్వే నంబర్ 91 పరిధి లోకి వస్తుందని అయితే కొంత మంది వ్యక్తులు సర్వే నంబర్ 98 కి సంబందించిన పట్టా తో మా మస్జీద్ ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆమే దృష్టికి తీసుకుని వెళ్లారు .గతంలో ఇదె విశయమై అర్బన్ తహశీల్దార్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో మస్జీద్ స్థలంలో సర్వే నిర్వహించి ఆయా వ్యక్తులపై అర్బన్ తహాశీల్దార్ నేరుగా ఎయిర్ పోర్టు పోలీసు లకు పిర్యాదు చేసిన విషయాన్ని ఆమేకు వివరించారు. దీనిపై విచారణ చేపట్టిన రెవిన్యూ ఇనస్పెక్టర్ లక్ష్మి స్థానిక నివాసితుల వద్ద పత్రాలను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి నివేదిక ఆధారంగా చర్యలు చేపడుతామన్నారు.

# నాలుగవ జోన్లో వేలం నిర్వహణ

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, నాలుగవ జోన్ పరిధిలో మూడు సంవత్సరాలు గుత్తకు ఇచ్చుటకు దిగువ తెలుపబడిన తేదీలలో నాలుగవ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించాబడునని జోనల్ కమిషనర్ బి.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. తేది.25-09-2021న ఉదయం 11.00గంటలకు జగదాంబ వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు 1 నుండి 5 వరకు, 6(ఎస్.సి), 7 నుండి 12 వరకు, 13(ఎస్.టి), 14, 16 నుండి 18 వరకు, పద్మ నగర్ వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు 6, 8(ఎస్.సి), 11, 12, సూర్యబాగ్ వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు మొదటి అంతస్తు 9, కింది అంతస్తు 2, అంగడి దిబ్బ వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు 1(ఎస్.సి), 2(ఎస్.సి), 3(ఎస్.సి), రెల్లి వీధి వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు 1 నుండి 5 వరకు, ఎస్.వి.పి. మెయిన్ రోడ్-1, మీ సేవ బిల్డింగ్ (ఆర్.కె. బీచ్)-1 వేలం నిర్వహించబడునని కావున, ఆసక్తి గల గుత్తేదారులు, సంస్థలు

బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చునని పూర్తి వివరముల గూర్చి జివిఎంసి నాలుగవ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

మొదటి పేజీ తరువాయి

## గంజాయి కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను

# త్వరితగతిన అరెస్టు చేయాలి

కేసులలో తప్పించుకున్న నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని, ముఖ్యంగా వారి వెనుక ఉన్న లింక్స్ ను చేధించాలన్నారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానంతో, వాహనాల నంబర్ లతో, వాహనాల నిజమైన ఓనర్ ను గుర్తించి వారిపైన కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి వ్యాపారం చేసే వారికి తొందరగా బెయిల్ రాకుండా పగడ్బందిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వారి సూచనలతో ఛార్జ్ షీట్ ధాఖలు చేయాలన్నారు. గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన

నిందితులు పాత కేసులలో ఉన్నది లేనిది సి.సి.టి.ఎన్.ఎస్ మరియు సాంకేతిక పరిజ్ఞానంతో ద్వారా నిర్ధారించాలి. యు.ఐ,. కేసులలో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేయాలన్నారు. అర్.ఇ.ఎల్ రిపోర్టులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరుచుగా ఈ నేరాలకు పాల్పడిన నిందితుల పై పి.డి.యాక్టు పెట్టాలన్నారు. గంజాయి తరలిస్తున్న రూట్ లలో ఎక్కువ నిఘా కొనసాగించాలని, చెక్ పోస్ట్ ల వద్ద, కొత్త ప్రదేశాల వద్ద చెక్ చేస్తూ మరియు స్థానిక లాడ్జ్ లను చెక్ చేస్తూ గంజాయికి అడ్డుకట్ట వెయ్యాలి. నిందితులను ఇంటరాగేషన్ చేసేటప్పుడు, మధ్యవర్తుల ద్వారా గంజాయి స్వాధీనం చేసుకున్నప్పుడు నిబంధనలు పాటించాలన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వారి సమన్వయంతో మరియు సాంకేతిక సహాయంతో, సాక్ష్యాలతో కోర్టులో ప్రవేశపెట్టాలన్నారు. గంజాయి కేసులో నిందితులు కోర్టులో బెయిల్ పొందుతున్న వారి షూరిటీ లపై నిఘా ఉంచాలన్నారు. స్థానిక ఎస్.డి.పి.వో,లు దర్యాప్తును పర్యవేక్షించాలని జిల్లా ఎస్.పి కృష్ణారావు అన్నారు.

ఈ సమావేశంలో ఎస్.సతీష్ కుమార్ అదనపు ఎస్పీ ఎస్ఈబి, బి.లక్ష్మీనారాయణ అదనపు ఎస్పీ (క్రైమ్స్) తుషార్ డుడి ఐపిఎస్ ఏఎస్పీ చింతపల్లి, పి. జగదీష్ ఐపిఎస్ ఏఎస్పీ పాడేరు, మణికంఠ ఛందోలు ఏఎస్పీ నర్సీపట్నం, - కె .శ్రావణి డిఎస్పీ అనకాపల్లి, పైడపునాయుడు,సిఐ, డిసిఅర్ బి, మరియు జిల్లా ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మూలధన వ్యయంలో దేశంలోనే

# అత్యుత్తమ ప్రగతి సాధించిన ఏపి

ఈ నివేదిక అద్దం పడుతుందని అన్నారు. దేశ రాజదాని ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేతులు మీదుగా ప్రారంభించిన సంసద్ టివి ప్రారంభోత్సక కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ పార్టీ , పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం , రాజ్యసభ చైర్మెన్ ఎం వెంకయ్యానాయుడు, లోక్సభ స్పీకర్ శ్రీ ఒం బిర్లా, ఇతర ప్రముఖులతో కలిని ప్రధానికి వీడ్కోలు పలకడం జరిగిందని పేర్కొన్నారు. ఆత్మీయుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎంవివి సత్యన్నారాయణ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. విశాఖ అభివృద్ధిలో ఎంవివి కృషి ప్రశంసనీయమని ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తాను కోరుకుంటున్నానని ట్విట్టర్ లో పేర్కొన్నారు.

# పరిషత్ ఎన్నికల కౌంటింగ్ కు సిద్ధంగా ఉండాలి

మొత్తం వీడియోగ్రఫీ చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓట్ల లెక్కింపు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది నియామకం తగిన వసతుల కల్పన సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జునసాగర్ జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు ఎస్ డి సి లు బీసీలు రంగయ్య అనిత డి ఆర్ ఓ శ్రీనివాస మూర్తి, పాడేరు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ ఆర్డీవోలు పెంచల కిషోర్ సీతారామారావు వివిధ మండలాల ఆర్ వో లు ఏ ఆర్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైద్య శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కి వెంటనే జీతాలు చెల్లించండి

### - రాష్ట్ర కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన లోక్సత్తాపార్టీ



అమరావతి : కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో కరోనా రోగులకు సేవలు అందించేందుకు తమ ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పోరాడిన ఉద్యోగుల కి ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వినోద్ కుమార్ ని,డెప్యూటీ కమిషనర్ బి.విజయలక్ష్మి ని ఏపివివిపి రాష్ట్ర కార్యాలయం అమరావతి,గొల్లపూడి లోని గురువారం కలసి వినతిపత్రం అందజేశారు అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ అత్యవసర సేవలు కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో, సి.హెచ్.సి.ల్లో ఎఫ్.ఎన్.ఓ.లు,ఎమ్.ఎన్.ఓ లను,స్టాఫ్ నర్సులను,డేటాఎంట్రీ ఆపరేటర్ల ను పారిశుద్ధ్య కార్మికుల నియమించి పని చేయించుకొని ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వలేదని,జిల్లా కలెక్టర్ అధ్యక్షత న నిహల్,స్నేహ సంస్థ వీరికి నియామక పత్రాలు ఇచ్చారని,జీతాలు అడుగుతుంటే అధికారులు, ఏజెన్సీ వారు కనీసం స్పందించలేదని కమిషన్ దృష్టి కి తీసుకు వచ్చామని, ఇన్నిరోజులు జీతాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా బ్రతకాలని అధికారులు ఆమాత్రం అర్ధం చేసుకోలేరా అని అన్నారు,జిల్లా అధికారులను అడిగితే ప్రభుత్వం నిధులు మంజూరు చెయ్యలేదని చెపుతున్నారని,రాష్ట్ర అధికారులు మంజూరు చేశామని చెప్పారని,అధికారులకి బాధ్యత లేకపోవడంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు తీవ్రంగా నష్ట పోతున్నాయని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు, త్వరలోనే జీతాలు అందేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

## జీవవైవిద్య సంరక్షణ చట్టం, 2002 మీద శిక్షణ మరియు అవగాహన




గుంటూరు : గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ లోని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్ నందు జీవవైవిద్య సంరక్షణ చట్టం, 2002 మీద శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం, రాష్ట్ర జీవవైవిధ్య మండలి, గుంటూరు వారు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల స్థాయి జీవవైవిధ్య కోఆర్డినేటర్స్ గా గుర్తించబడిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, బీఎంసీ చైర్ పర్సన్స్, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఇతర స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సును, జీవ వైవిధ్య మండలి రాష్ట్ర సభ్య కార్యదర్శి డాక్టర్ డి నళినీ మోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్ డాక్టర్ బి ఎంకే రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఎన్జీవో మొక్కల పెంపకం మీద, ప్లాస్టిక్ వ్యర్థాల మీద, మహిళలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, తల్లి మరియు ఉపాధ్యాయుడు సమాజానికి మార్గనిర్దేశకులని, ప్రకృతి నిజమైన భగవంతుడు అని, ప్రతి మనిషి అవసరం ఉన్నంత వరకే వస్తువులు కొనాలని, వాటిని తిరిగి చివరి వరకు ఉపయోగించుకుని నట్లయితే పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని, జీవన విధానంలో మార్పు చేసుకుని శరీరానికి సమతుల్య ఆహారం తీసుకున్నట్లయితే మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. జీవ వైవిధ్య మండలి రాష్ట్ర సభ్య కార్యదర్శి డాక్టర్ డి నళినీ మోహన్ జీవవైవిద్య సంరక్షణ చట్టం,2002 గురించి సవివరంగా మాట్లాడుతూ జీవవైవిద్య ఆవశ్యకత మరియు జీవ వనరుల సుస్థిర వినియోగం గురించి వివిధ ఆయుర్వేద మరియు ఫార్మా కంపెనీలు, ప్రకృతి లో ఉన్న జీవ వనరులను స్థిరముగా వినియోగించుకునే పద్ధతిని చట్టపరంగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలికి అనుసంధానమై ఉన్న స్వచ్ఛంధ సంస్థలు, ఆయుష్ వైద్యలు, పారంపర వైద్యులు, అటవీ శాఖ అధికారులు మరియు ఆయుష్ మందులు తయారీ కంపనీలవారు భాగస్వాములు అయినారు.

# కేజీహెచ్ లో దిశా కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమిషన్ సభ్యులు



విశాఖపట్నం : విశాఖపట్నం కేజీహెచ్ లోని దిశ కేంద్రం (సఖి వన్ స్టాప్ సెంటర్)

సందర్శించి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మెంబర్ జయశ్రీ మరియు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. మహిళలకు అన్నివిధాలా సహాయంఅందిస్తుందని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శరణ్య తెలిపారు. జయశ్రీ మీడియాతో మాట్లాడుతూ బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని,వారు కోలుకునేలా అందరూ సహకరించాలని.గృహహింస,లైంగికవేధింపులు, కిడ్నాప్, మహిళల అక్రమరవాణా, సైబర్ నేరాలు వంటి నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క బాలిక, ప్రతి ఒక్క మహిళ ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలన్న ముఖ్య మంత్రి పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె అన్నారు. ఆపదలో మహిళలకు వైద్యం, న్యాయం,రక్షణ, కౌన్సిలింగ్, వసతి ఏర్పాటుకు అన్నివిధాల సహాయం చేస్తామన్నారు. 2017 లా ఏర్పాటుచేసిన (సఖి వన్ స్టాప్ సెంటర్) లా ఇప్పటివరకూ 1087 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకముగా ప్రారంభించిన దిశా యాప్ ద్వారా కూడా సహాయపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ల యువశ్రీ ,గెడ్డం ఉమా,మెట్ట దమయంతి ,వాసుపల్లి మసేనమ్మ ,మహిళా శిశు సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ పేట లో ఘనంగా
# కోదండ సీతారాముల కళ్యాణం

చోడవరం : చోడవరం పంచాయతీ శివారు పి ఎస్ పేట రామాలయం వీధి గణపతి స్వామివారి ఆలయంలో130 వ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కోదండ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఆరవెల్లి నరసింహాచార్యులు, శేష సూర్య గోపాలా చార్యులు, గోవిందాచార్య పర్యవేక్షణలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో పాటు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవం తిలకించారు.

# పాలీసెట్ 2021లో సుమన్ ట్యుటోరియల్స్‌కు స్టేట్ ర్యాంకుల సునామీ



విశాఖపట్నం : నగరంలోని మురళీనగర్‌లోగల సుమన్ ట్యుటోరియల్ విద్యార్థులు ఏపీ పాలీసెట్ 2021లో స్టేట్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం సంస్థ ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు సంస్థ వ్యవస్థాపక ఫౌండర్,ఛైర్మన్ ఆర్.సుమన్ ప్రకాశం అభినందించారు. బుధవారం విడుదల చేసిన పాలీసెట్ ఫలితాల్లో వరుసగా పి.సూర్యవినయ్ స్టేట్ 153, ఎస్.తనూత్‌రెడ్డి 280, ఎ.కార్తికేయ 513, ఎన్.మన్మోహన్ రెడ్డి 623, ఎం.సాయి విజయ్‌రాజు 688, పి.షన్ముఖ 821, ఎస్.మౌలిక 946, రాష్ట్రస్థాయి ర్యాంకులతోపాటు పలువురు ఉత్తమ ర్యాంకులు సాధించి విజయ పతాకాన్నా ఎగురవేశారు. పాలీసెట్ ఫ్యాకల్టీ రవికుమార్, శాస్త్రి, బాబూరావు, దేవరాజ్, సుబ్రమణ్యం, భార్గవ్, వైబిఆర్‌ల శిక్షణతో ఈ కోచింగ్ సెంటర్ నుండి 67 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరు కాగా నూరుశాతం అర్హత సాధించారు. వీరిలో 45మంది విద్యార్థినీ, విద్యార్థలకు వివిధ ప్రభత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీట్లు లభించనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోగల వివిధ ఇంజనీరింగ్ డిప్లొమో కోర్సులలో ప్రవేశాలకొరకు నిర్వహించిన పాలీసెట్ పరీక్షకు 68,280 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డి.బాబూరావు, డీన్ భార్గవ్, ప్రిన్సిపాల్ దేవరాజు, ఏజీఎం కిషోర్, వైస్‌ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డూరు లో నైరా కళాశాల విద్యార్థుల వ్యవసాయ అవగాహన కార్యక్రమం

- వరి లో ఆకు కత్తిరింపు ద్వారా కాండం తొలిచే పురుగు అరికట్టవచ్చు

చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామంలో నైరా కళాశాల విద్యార్థులు వ్యవసాయ ప్రత్యేక అవగాహన, పని అనుభవ కార్యక్రమాన్ని గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వరి నాట్లు వేసే రైతులకు పలు సూచనలు , సలహాలు అందిస్తున్నారు. ముఖ్యంగా వరి నాట్లు వేసే రైతులు ముందుగా ఆకు కత్తిరింపు చేపట్టడం ద్వారా కాండం తొలిచే పురుగు చాలా వరకు నివారించవచ్చు అని, ఇలా చేయడం వల్ల పంట అధిక దిగుబడులు సాధించవచ్చని స్థానిక రైతుల కు అవగాహన కల్పించారు. వ్యవసాయ వ్యవసాయ శాస్త్రవేత్త ఉమా మహేశ్వర్ ఆధ్వర్యంలో నైరా కళాశాల విద్యార్థులు జయ ప్రకాష్, కళ్యాణ్ చక్రవర్తి, కార్తీక్, ఫిరోజ్, వ్యవసాయ సల హాలు అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 154 జిపిఎస్ పాఠశాలలు
## 126 ఆశ్రమ పాఠశాలలల విద్యాబోధన కొనసాగేలా చర్యలు తీసుకోవాలి

- ఆదివాసి సీఆర్టీలను తక్షణమే కొనసాగించాలి (రెన్యూవల్ చేయాలి)
- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ డిమాండ్



పాడేరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1792 మంది ఆదివాసి టిఆర్టిలను తక్షణమే కొన సాగింపు (రెన్యువల్ )ఉత్తర్వులు ఇవ్వాలని, ఉత్తర్వులు వచ్చే వరకు ఆగకుండా సిఆర్ టి లు వీధుల్లోకి చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. ఏజెన్సీ ప్రాం తాల్లో సంక్షేమ పాఠశాలలన్నీ టిఆర్టి ల సేవల ద్వారానే కొనసాగుతున్నాయి. అయితే ప్రతి సంవత్సరం పాఠశాలలు ప్రారంభం నాటికే కొనసాగింపు ఉత్తర్వులు ప్రభుత్వం విడుదల చేసేది. ఈ ఏడాది కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవడంతో సిఆర్‌టిలను యాజమాన్యాలు పాఠశాలలకు రానివ్వడం లేదు. టిఆర్టిలు విధులకు రాకపోవడం వలన విశాఖ ఏజెన్సీలో 154 జిపిఎస్ పాఠ శాలలు మూతపడగా, 126 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశా లలలో సబ్జెక్టుల వారి విద్యాబోధన నిలిచిపోయింది. జీవో నెంబర్ 3 రద్దు నెపంతో ఆదివాసి సీఆర్పీ లను గెంటివేసి మైదాన ప్రాంత వాసులను ఏజెన్సీ ప్రాంతంలో బలవంతంగా చొప్పించే కుట్రలో భాగంగానే టిఆర్టిలను కొనసాగింపు ఉత్తర్వులు నిలిపివేసి తాత్సారం చేస్తోందనే అనుమానాలకు రేకెత్తిస్తుంది. ఇప్పటికే కరోనా కారణంగా దాదాపుగా రెండేళ్ల విద్యాకు విద్యార్థులు కోల్పోవలసి వచ్చింది. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆదివాసి విద్యార్థులు ఉన్న సమయాన్ని కూడా కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయకుండా సిఆర్‌టి లను విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తుంది. లేదంటే ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## చైత్ర పై వికృత చర్యలు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
## దీనికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



పాప చైత్ర పై జరిగిన ఆటవిక చర్య ని ఖండిస్తూ నిందితుడు రాజు కి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డెం ప్రసాద్ ముఖ్య అతిది గా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, దేశంలో, రాష్ట్రములో స్త్రీల మీద జరుగుతున్న దాడులకు ప్రతి ఒక్కరూ సిగ్గు పడాలని నిందితులు కి త్వరగా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. క్రొవ్వొత్తులు వెలిగించి చైత్ర కి ఘనంగా నివాళులు అర్పించారు.

సబ్బవరం : ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫారం జిల్లా ప్రధాన కార్యదర్శి, దళిత బహుజన సేన జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో సబ్బవరం మండలం లో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ లో గిరిజన బిడ్డ, ఆరేళ్ళ పసి పాప చైత్ర పై జరిగిన ఆటవిక చర్య ని ఖండిస్తూ... ఈ కార్యక్రమం లో దువ్వు దుర్గాలు, శేఖర్, ఎర్రంశెట్టి రాము, నడిపల్లి కోటి, చిత్రాడ శ్రీను, కైకాల సన్యాసి రావు, ముదపాక అప్పారావు, పరదేశి, చైతన్య, సుధీర్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలేశున్ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ట్రైబ్యునల్ ఛైర్మన్ హరనాథ్



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ ఎండో మెంట్ ట్రైబ్యునల్ ఛైర్మన్ న్యాయమూర్తి హరనాథ్ సతీ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలుకగాఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆల యంలో పూజలు నిర్వహించారు బేడా మండపంలో వీరికి వైధి కులువేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎర్లీ ఇయర్స్ ప్రోగ్రాం అందించే
# మొదటి ప్రీ స్కూల్ గా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్

భీమునిపట్నం: ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నం ప్రపంచ స్థాయి కేంబ్రిడ్జ్ ఎర్లీ ఇయర్స్ ప్రోగ్రాము అందించే మొదటి ప్రీస్కూల్ అయిందని ఓక్రిడ్జ్ డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్ అన్నారు.గురువారం భీమిలి మండలం సింగనబంధ లో ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్లీ ఇయర్స్ ప్రోగ్రాం అందించే మొదటి ప్రీ స్కూల్ గా ఓక్రిడ్జ్ మారిందని చెప్పారు. మొదటి క్లాస్ నుండి పదో తరగతి ఐ జీ సీ ఎస్ ఈ వరకు అంతర్జాతీయ పాఠ్యాంశాల ను ఓక్రిడ్జ్ కేంబ్రిడ్జ్ రీజనల్ డైరెక్టర్ మహేష్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ ఓక్రిడ్జ్ విశాఖపట్నం ఎర్లీ ఇయర్ సెంటర్ గా అవతరించి నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలను పొందగలరు అని చెప్పారు ఈ కార్యక్రమం జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఉంటుంది అని అభ్యాసానికి బలమైన పునాది అని తెలిపారు ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ శైల భమిడిపాటి మాట్లాడుతూ కేంబ్రిడ్జ్ విద్యా విధానము ఓక్రిడ్జ్ లో అమలు ఉత్తమం అనడంలో అతిశయోక్తి కరమని అన్నారు ఓక్రిడ్జ్ విద్యార్థులు విద్యా విధానంలో గ్లోబల్ కమ్యూనిటీలో భాగం అయినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. 8300 గజాలలో విస్తరించి ఉన్న ఓక్రిడ్జ్ భారతదేశంలో మొట్టమొదటిగా కేంబ్రిడ్జి విద్యతో ఎంతో గుర్తింపు పొందిందని చెప్పారు కేంబ్రిడ్జ్ ఎర్లీ ఇయర్ సెంటర్ యొక్క అనుమతితో ఇప్పుడు కేంబ్రిడ్జ్ కాంటీ నీ యం పాఠశాల అని తెలియజేస్తు నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మా విద్యార్థులు మారుతున్న ప్రపంచంలో విజయాన్ని సమకూర్చడానికి పనిచేసే గ్లోబల్ కమ్యూనిటీ లో భాగం అవుతుందని చెప్పారు.




## కాయిన్‌గేమ్స్ ఆడుతూ నలుగురు అరెస్టు



పట్టుబడ్డ వ్యక్తులు

మాకవరపాలెం : మండలంలో అప్పన్నదొరపాలెం గ్రామంలోని మామిడి తోటలో కాయిన్‌గేమ్(చింతులాట) ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.23200 నగదు పట్టుబడిందని, వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.

## గంటా శ్రీనివాసరావు ని కలిసిన
# 98వ వార్డు టీడీపీ నాయకులు



సింహాచలం: మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారిని గురువారం నాడు భీమిలి నియోజకవర్గం 98వ వార్డు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు, వార్డు ఉపాధ్యక్షుడు జి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి భోగాపురపు పైడికొండ, జెర్రిపాతుల నరసింహ మూర్తి, శీర కృష్ణా, లండా శ్రీనివాసరావు, ఫణి మనోహర్ తదితరులు. మరియు జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్, విశాఖ ఉత్తర నియోజక వర్గం 42వ వార్డు ప్రెసి డెంట్ కన్నం వెంకట రమణా రావు, సెక్రటరీ ముక్కి రామకృష్ణ, కృష్ణా రావు, దువ్వి కాళీ ప్రసాద్, మరియు చోడవరం మండల నాయకులు చీపురుపల్లి సూర్య నారాయణ సిరిసిల్ల సత్యారావు భూతనాధుని నాని కుమార్, కండిపిల్లి చిలుకు, నంబారు గోవింద, మొల్లి నాగేష్, ఖండవిల్లి ప్రసాదు, గూనూరు వెంకటరావు, పల్లా అర్జున మాదిరెడ్డి జోగినాయుడు, బూర రమణ, సాయిరాం నాగేశ్వరరావు, ఏం వి ఎస్ఎస్ ప్రసాద్ ముద్దుర్త రవి మరియు యండాడ నుంచి చంద్రరావు తదితరులు మరియు పాయకరావుపేట నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు పాల్గొన్నారు.

## కలిగోట్లలో
## కల్లు గీత కార్మికుడి ఆత్మహత్య



దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలోని కలిగొట్లలో మనస్తాపంతో వి.కొండయ్య (45) అనే కల్లుగీత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత నాలుగైదు రోజుల నుంచి మృతుడు విపరీతంగా తాగుతూ ఉన్నాడని కుటుంబ సభ్యులు చెప్పారు. బుధవారం రాత్రి కూడా బాగా తాగి మేడపై పడుకుంటానని వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడని అన్నారు. తల్లి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గ్రామపంచాయతీలో శవపంచనామా జరిపి అనంతరం మృతదేహాన్ని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం తరలించామన్నారు. ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.సింహాచలం పేర్కొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## ఎవరెన్ని కుట్రలు పన్నినా 'న్యాయాన్ని' నమ్ముకున్న వైసీపీకి విజయాలు తథ్యం

### - హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ



విశాఖపట్నం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా రాజ్యాంగ విలువలకు లోబడి చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముకున్న వైసీపీకి విజయాలు తథ్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ పేర్కొన్నారు. గత కొంత కాలంగా రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించడానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో హైకోర్టు తీర్పు ను

స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన వైసిపి విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ . గతంలో జెడ్పీటిసి-ఎమ్ పిటిసి ఎన్నికలు రద్దుచేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై గత జులై 25న హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించి సమగ్ర విచారణచేసిన అనంతరం తీర్పు రిజర్వ్ చేసి నేడు ఎన్నికల ఓట్లు లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించాలని హైకోర్టు తీర్పు చెప్పడం పట్ల వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కరణం కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు, పన్నాగాలు పన్నినా వైసిపి వరుస ఘనవిజయాలు ఎవరూ అడ్డుకోలేరన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గుర్తెరిగి ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన వాటిని వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించడం అభివృద్ధిని అడ్డుకోవడం ప్రతిపక్ష పార్టీలకు అలవాటైపోయిందని, అతి విలువైన సమయాన్ని వృధా చేస్తూ న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు



కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం పరిధి వార్డుల వారీగా దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనునట్లు వైసీపీ విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కెకె .రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ మల్లయ్య నాయుడు , జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ తో కలిసి 53 వ వార్డు పరిధి మర్రిపాలెం , రాణా ప్రతాప్ నగర్ , ఎఫ్ .సి.ఐ కోలని , జాకీర్ హుస్సేన్ నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన విస్తృత పర్యటన చేపట్టారు. స్థానిక ముస్లిం పెద్దలు ఆయనను కలిసి మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద నున్న ఈద్గా స్థలం మరియు ముస్లిం స్మశాన వాటిక సమస్య ను వివరించారు. వారి అభ్యర్థన మేరకు ఈద్గా,ముస్లిం స్మశాన వాటిక ప్రాంతాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భగా కె.కె.రాజు గారు మాట్లాడుతూ ఇప్పటికే వార్డు ఆధునీకరణ ప్లాన్ లో రహదారులు,డ్రైనుసు,పార్క్ లు,సామాజిక భవనం అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక రూపొందడం జరిగిందన్నారు. అయితే ఇటీవలనే కురిసిన వర్షాల కారణంగా కొన్ని తక్షణమే చెయ్యాల్సిన రహదారి డ్రైనేజీ పనులను పరిశీలించి స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వార్డు అభివృద్ధి ప్రణాళిక ప్రకారం పనులును త్వరగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదే విదంగా జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద గెడ్డ రక్షణ గోడ నిర్మించాలని కోలని వాసులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు . స్పందించిన ఆయన గోడ నిర్మించే విదంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈమేరకు జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ -అల్ ఖాదిర్ కమిటీ సభ్యులు ఆయనకు సత్కరించారు . కార్యక్రమంలో కార్యక్రమంలో పారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ గజ్జు వెంకట రెడ్డి , ఉదయ్ భాస్కర్, నగర సహాయక కార్యదర్శి నాజిమ్ అబ్బాష్, షైక్ బాబ్జి,రామ లక్ష్మి,సుశీల, సదరం జ్ఞానేష్, సచివాలయంసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్



విశాఖపట్నం: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అపారమైన భక్తుడినైన తనకు ఈ మహద్భాగ్యాన్ని కలిగించిన సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ఆజన్మాంతం రుణపడి ఉంటానని, అలాగే టిటిడి బోర్డు చైర్మన్ వై వి సుబ్బారెడ్డి , ఎంపీ విజయసాయి రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : భాద్రపదం ; తిథి: ఏకాదశి ఉ.8.35; శ్రవణం రా.తె.4.40; వ.ఉ.9.25ల 10.57.

శుక్రవారం 17-09-2021

**మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిధునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ది సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు.

**మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# అద్దె బకాయిలు పై వేసిన కమిటీని రద్దు చేయాలి

### - వంద కోట్ల అద్దె బకాయిల అంశంపై కౌన్సిల్ లోనే చర్చకు పెట్టి నిర్ణయం తీసుకోవాలి

గ్రేటర్ విశాఖ : అద్దె బకాయిలు పై వేసిన కమిటీని రద్దు చేయాలని పీతల మూర్తి యాదవ్ 22 వ వార్డు కార్పొరేటర్, బిశెట్టి వసంతలక్ష్మి 33 వ వార్డు కార్పొరేటర్,గల్లి గోవిందరెడ్డి 64 వార్డ్ కార్పొరేటర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ వాణిజ్య సముదాయాలు , షాపులు, కళ్యాణ మండపాల అద్దెలు, లీజుల వ్యవహారం భారీ కుంభకోణం గా రూపాంతరం చెందుతుంది. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తో పాటు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ కూడా పూర్తిగా కుమ్మక్కు కావటంతో మహా విశాఖ నగర పాలక సంస్థ వంద కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదంలో పడింది. దీన్నుంచి రక్షించాల్సిన మేయర్, కమీషనర్ లు అందుకు విరుద్ధంగా, నిబంధనలను పక్కన పెట్టి ఒక కమిటీని నియమించి భారీ అవినీతి కార్యక్రమానికి వత్తాసు పలుకుతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 907 షాపులు, కళ్యాణ మండపాలు, వాణిజ్య సముదాయాల లీజుల ఖరారు, బకాయిల వసూలు , ఆశీలు వసూలు వంటివాటిపై రెండు పర్యాయాలు స్థాయీసంఘం లో చర్చించిన తర్వాత న్యాయ నిపుణుల అభిప్రాయానికి పంపించారు. లీగల్ ఒపీనియన్ ప్రకారం పై నిర్ణయం తీసుకోవాల్సిన నగరపాలక సంస్థ పెద్దలు అందుకు విరుద్ధంగా అఖిలపక్ష కమిటీ పేరిట కొత్త నాటకానికి తెర తీశారు. 1955 మున్సిపల్ చట్టం లోని సెక్షన్ 98 ప్రకారం నగర పాలక సంస్థలో విచారణకు ప్రత్యేక కమిటీని నిర్ణయించే అధికారం కౌన్సిల్ కి మాత్రమే ఉంటుంది. కౌన్సిల్లో రెండింట మూడు వంతుల మెజారిటీతో తీర్మానం చేసి విధి విధానాలను ఖరారు చేసిన తర్వాత మాత్రమే నిర్దిష్ట కార్యాచరణ తో కమిటీ ని నియమించాలి. మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్, కమిషనర్లు అందుకు విరుద్ధంగా షాపుల అద్దెలు, బకాయిలపై కమిటీని చేశారు. ఇది పూర్తిగా నిబంధనలకు




విరుద్ధం. ఈ కమిటీకి ఎటువంటి అధికారాలు ఉండవు. ఉత్త త్తి కమిటీలతో వంద కోట్ల అదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేయటం మేయర్ , కమిషనర్లకు తగదు. ఇది ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను అవమానించడమే.

న్యాయబద్ధత, అధికారంలో లేని ఈ కమిటీ నిబంధనలకు విరుద్ధంగా పాత వారి నుంచే ముడుపులు తీసుకొని షాపులు కల్యాణమండపాలు సముదాయాన్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందన్న వార్తలు వస్తున్నాయి. అధికార వైయస్సార్ కాంగ్రెస్ తో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం సభ్యులు కూడా ఇందుకు సహకరిస్తున్నారు. గత పాలకవర్గం తెలుగుదేశం పార్టీ దే కావడం అందులో పెద్ద ఎత్తున అక్రమాలు జరగడమే వారిద్దరూ ఏకం కావడానికి కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరి చర్యల కారణంగా నగరపాలక సంస్థకు వంద కోట్లకు పైగా ఆదాయం కోల్పోతుంది. ఈ అంశంపై నేరుగా కౌన్సిల్ లోనే చర్చించాలి. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు కౌన్సిల్ లోనే వీటి పై చర్యలు తీసుకోవాలి. కోట్ల రూపాయల నష్టం వాటిల్లకుండా న్యాయనిపుణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అద్దె బకాయిలను జీ ఎస్ టీ , అపరాధ రుసుములతో కలిపి వసూలు చేయాలి. పదేళ్ల క్రితం నాటి నామ మాత్ర పు అద్దెలనే కొనసాగించకుండా మార్కెట్ విలువ ప్రకారం నిబంధనల మేరకు కొత్త అద్దెలను ఖరారు చేయాలి. బకాయిలు చెల్లించని చ వారిని బ్లాక్లిస్టులో పెట్టి చర్యలు తీసుకోవాలి. బకాయి దారులపై రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించడంతో పాటు అవసరమైతే పోలీసు కేసులు కూడా నమోదు చేయాలి.

అందుకు విరుద్ధంగా కమిటీ నివేదిక పేరిట అక్రమంగా లీజుల కట్టబెట్టె అంశాన్ని 18వ తేదీ నాటికి కౌన్సిల్ సమావేశంలో టేబుల్ ఎజెండాగా పెట్టె ప్రయత్నాలను విరమించుకోవాలి. కమిటీ సిఫార్సులపై కౌన్సిల్ నిర్ణయం తీసుకోవటం అంటే కార్పొరేటర్ల అవమానించడమే. వంద కోట్ల రూపాయల బకాయిలు అంశాన్ని నేరుగా కౌన్సిల్ లోనే చర్చించాలి. నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఈ కమిటీని రద్దు చేసి వారు ఇచ్చిన నివేదికను బుట్టదాఖలు చేయాలని డిమాండ్ చేశారు..

# కన్నతండ్రిని చంపిన తనయుడు

## తల్లి పైన కూడా హత్య ప్రయత్నం

సబ్బవరం : పున్నామి నరకం నుంచి తప్పిస్తాడు అని ఎన్ని శ్రమలు వచ్చినా కొడుకులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఉన్న ఈ ప్రపంచంలో, పున్నామ నరకం నుంచి తప్పించడం మాట ఎలా ఉన్నా, ఆస్తి కోసం కన్న తండ్రిని బుధవారం హతమార్చిన కొడుకు వైనం సబ్బవరం మండలం, టెక్కలి పాలెం గ్రామంలో నెలకొంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు, పోలీసులు ,ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి టెక్కలి పాలెం గ్రామానికి చెందిన గొంప సోమినాయుడు (80) నరసమ్మ( 75) కు ఇద్దరు కుమారులు గొంప అప్పారావు (45) గొంప సత్యనారాయణ (40) పెద్దవాడైన అప్పారావు రైల్వే కూలి గా పనిచేస్తుండగా, చిన్న కుమారుడు సత్యనారాయణ ఆర్టీసీ లో పని చేస్తున్నాడు. సోమ్ నాయుడు కు గల మూడు ఎకరాల (సుమారు) పొలం ఉండగా ఇద్దరు కొడుకులకు కొంత, కొంత పంచి, కొంత భూమిని సోమ నాయుడు వ్యవసాయం చేస్తున్నాడు. అయితే తనకు ఇచ్చిన భూమి చాలక పెద్ద కుమారుడైన గొంప అప్పారావు, తన తండ్రి సోమినాయుడు దగ్గర ఉన్న భూమిని కూడా అనుభవించాలనే దురుద్దేశంతో నిత్యము గొడవలు పడే వాడిని స్థానికులు చెబుతున్నారు.



ఈ నేపథ్యంలో తండ్రి సోమినాయుడు కు అనారోగ్యం రావటంతో డయాలసిస్ కూడా చిన్న కుమారుడైన సత్యనారాయణ తన సొంత ఖర్చులతో వైద్యం చేయిస్తున్నాడు. గత వారం రోజుల క్రితం సోమ నాయుడు ఇద్దరు కుమారులు పిలిపించి మీకు ఇచ్చిన పొలాన్ని మీరు సక్రమంగా వ్యవసాయంచేసుకోమని తన పొలం వైపు కన్నెత్తి చూడొద్దని హెచ్చరించాడు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని పెద్ద కుమారుడు గత రెండు రోజుల క్రితం తన పొలం తో పాటు సోమినాయుడు పొలాన్ని కూడా దున్నే వరినాట్లు వేశాడు. దీంతో కోపగించుకున్న సోమినాయుడు, తన భార్య బుధవారం పొలంలోకి వెళ్లి పెద్ద కుమారుడైన అప్పారావు నిలదీశారు. దీంతో అప్పారావు తండ్రి అయిన సోమినాయుడు పీకపై కత్తి తో నరికి తన తల నరికాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తానన్నారు.

## వాల్మీకి కులాన్ని చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో తొలగించినా వారిపై కేసు నమోదు చేయాలని

### ముఖ్యమంత్రి కి లేఖ రాసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వాల్మీకి ఉప కులనీ చైల్డ్ ఇన్ఫో వెబ్సైట్ లో తొలగించినా వారిని వెంటనే వారిపై ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజన కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని గిరిజన ఉప కులం చైల్డ్ ఇన్ఫో వెబ్సైట్ నుంచి తొలగించి 20,రోజులు కావస్తున్నాప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలనీ ప్రభుత్వం గిరిజన పక్షాన ఉందో లేదో అధికార పార్టీ నాయకులే గందగోలంలో ఉన్నారని ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేదా ఇదంతా చేస్తునాది వైసీపీ ప్రభుత్వమెనన్ని భావించే పరిస్థితి వస్తుంది నైతిక బాధ్యత గిరిజన ప్రాంతాల్లో ఉన్న వైసీపీ నాయకులదేనాని దీని పై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన ఉప వాల్మీకి సమస్య పరిష్కరించి బాధ్యుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అభ్యర్థి సాగర సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు బాకురు సర్పంచ్ వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టీ.ఎన్ ఎస్ ఎఫ్, ప్రెసిడెంట్, అండిభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఎంపీటీసీ అభ్యర్థి అడికటియ తిరుపతి రావు, మఠం ఎంపీటీసీ అభ్యర్థి శశి భూషణ్ నాయుడు, కించుమండ ఎంపీటీసీ అభ్యర్థి చంటి, పి.ఏ.సి.ఎస్ మాజీ ప్రెసిడెంట్ కమిడీ భాస్కరరావు, టీడీపీ కార్యకర్తలు కుర్తడి బాలకృష్ణ, దేవరపు హరి, నాగేంద్ర, కొర్ర రవి, మజ్జి దేవదాస్, గొల్లోరి సీతారాం, కూడా భూషణ్ రావు. ఐటీడీపి కో కన్వీనర్ శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం అధికారులు జెర్సీ లేగదూడలు సమర్పణ చేయుము వద్దు అంటూ బోర్డులతో సరిపోద్ద : పాశర్ల



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఇటీవల లేగ దూడల వరుసగా మృత్యువాత పడుతుండటంతో దేవస్థానం అధికారులు తీరుపైవిశాఖ టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ ఆలయ అధికారులు ఆగమశాస్త్రం పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని దేవాలయాలను వ్యాపార కేంద్రాలుగా చూడొద్దని భక్తుల మనోభావాలను గుర్తించాలని లేగదూడల సమర్పించే టప్పుడు భక్తులకు అవగాహన కల్పించాలని మూగజీవాలు మృత్యువాత పడటం ఎంతో ఆందోళనగా ఉందని ఆలయ అధికారులు జెర్సీ లేగదూడలు సమర్పణ చేయుము వద్దు అంటూ బోర్డులు పెడితే అయిపోతుందా లేగదూడలు పరిరక్షించే బాధ్యత మీకు లేదా తక్షణమే వీటిపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు భక్తులు సమర్పించే ధనం, వెండి బంగారం కావాలి గానీ భక్తులు లేగదూడలు సమర్పిస్తే మీకు భారం గా ఉందని ఎద్దేవా చేశారు. ఇటువంటి దానిపై ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి సతివాడ శంకర్రావు, కృష్ణ యజుర్వేద పండిత్ ద్వాదశి ఉమా మహేష్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ వార్డు ప్రధాన కార్యదర్శి పైడ్రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు నిమ్మకాయల నూకరాజు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లండ శ్రీనివాస్ పట్నాల అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత

## ఆధునీకరించిన కార్యాలయం ప్రారంభం

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఆధునీకరించిన కార్యాలయాల సముదాయాన్ని గురువారం ప్రారంభించారు. వర్సిటీ వీసీ కార్యాలయం, పాలక మండలి సమావేశ మందిరం, అకడమకిక్ సెనేట్ మందిరాలను ఆధునీకరించారు. వీసీ కార్యాలయాన్ని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రెక్టార్ ఆచార్య కె.సమత ప్రారంభించారు. ఇటీవల పరిపాలనా భవనంలో సమావేశ మందిరాలైన అకడమిక్ సెనేట్ మందిరం, పాలక మండలి సమావేశ మందిరాలను ఆధునీకరణ పనులు ప్రారంభించారు. వీసీ కార్యాలయంలో, సందర్శకుల ప్రాంగణం పూర్తిస్థాయిలో ఆధునీకరించి,సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కైలాసగిరి కొండమీద

## శంకుచక్రాలు తిరిగి కాంతులు విరబూసేలా చర్యలు తీసుకోవాలని

## వీఎంఆర్‌డీఏ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత

విశాఖపట్నం : భారతీయ జనతాపార్టీ మరియు ధర్మకర్తల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం విశాఖపట్నానికి ఎంతో పేరు తెచ్చిన కైలాసగిరి కొండ మీద ఉన్న శంకు చక్ర నామాలు కు ఉన్న లైటింగ్ గత రెండున్నర సంవత్సరాలుగా వెలగడం లేదని, దీనికి సంబంధించి సరైన చర్యలు తీసుకోవాలని మరియు లైటింగ్ తిరిగి యధాప్రకారం వెలుగుతూ విశాఖపట్నానికి కాంతులు విరబూయాలని ఎన్నో చర్యలు తీసుకొని తొందరగా పని ప్రారంభించాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల ను కలిసి వినతి పత్రంను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కలిగొట్ల సుబ్రహ్మణ్యం, ధార్మిక పరిషత్ రాష్ట్ర కో కన్వీనర్ ఫణీంద్ర, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాతరాజ్, విశాఖ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు మురళీ మోహన్ రాజు, వివిధ మండలాల అధ్యక్షులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ కుమారి హిందూ పరిషత్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.




# ఓజోన్ పొర పై అవగాహన



భీమునిపట్నం : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం ఓజోన్ పొర పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె వాసుదేవ రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించ వలసిన అవశ్యక త మనందరి బాధ్యత అని చెప్పారు.భౌతిక శాస్త్ర అద్యాపకులు ఎం రాజేశ్వర రావు మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా మరియు దానిని పరిరక్షించ డానికి సాధ్యమైన పరిష్కారాల ను కూడా సూచించారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.నాగలక్ష్మమ్మ ఆధ్వర్యం లో జరిగింది. ఇందులో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ వినాయకుని కళ్యాణం

విశాఖపట్నం : జాతీయ రహదారి ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మివినాయక ఆలయ సన్నిధానంలో ఆలయ అర్చకులు శ్రీ బాలానంద శివాచార్య స్వామి వారి సారథ్యంలో శైవాగమ సాంప్ర దాయంలో శ్రీ లక్ష్మి వినాయక నవరాత్రి మహెూత్సవముల సందర్భంగా ఏడవ రోజు సిద్ధి బుద్ధి సమేత శ్రీ వినాయక స్వామి వారి తిరు కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యానంతో మంగళధ్వని వేదమంత్ర పఠనంతో తిరుకళ్యాణ మహెూత్సవం జరి పించి అనంతరం విశేష అర్చన షోడశోపచార హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ శ్రీగురుపాద సేవా సమితి ప్రతినిధులు పి. వేణుగోపాల్ పి.రాయుడు మహిళా సేవకులు పాల్గొన్నారు.



తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహించిన దృశ్యం

## అవినీతి రహిత పాలనకు తామంతా కృషి చేస్తాం

### రాష్ట్ర పారెస్ట్ ఛైర్మన్ మొండితోక అరుణ్ కుమార్



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాల మేరకు అవినీతి రహిత పాలనకు తామంతా కృషి చేస్తామని రాష్ట్ర పారెస్ట్ ఛైర్మన్ మొండితోక అరుణ్ కుమార్ (ఢిల్లీ అరుణ్) ప్రకటించారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనను రాష్ట్ర పారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధారిటీ డైరెక్టర్ పీతల వాసు మర్యాద పూర్వకంగ కలిసి శాలువాతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరం కలిసి కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చెయ్యాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ సెక్రెటరీ కోరాడ సురేష్, ఈస్టు మహిళ ప్రెసిడెంట్ నల్ల కృపారాణి, రవికుమార్, పీతల తేజ, ఎస్సీ సెల్ నాయకులు జె.బాబు, సారిపిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టీటీడీ ప్రత్యేక ఆహ్వానితులుగా కొణిజేటి రోశయ్య అల్లుడు కృష్ణ ప్రసాద్ నియామకం



విశాఖపట్నం : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు మరియు తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అల్లుడు, పైడా విద్య సంస్థల చైర్మన్ (విశాఖపట్నం) మరియు శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థపకులు పైడా కృష్ణ ప్రసాద్‌ని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించిన సందర్భముగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి గారికి మరియు రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డికి సందర్భముగా కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోగ్యం కుదుట పడాలని అప్పన్నకు పూజలు

సింహాచలం : గురువారం నాడు కాపు సంఘము నేతలు ప్రెసిడెంటు ఎన్ని బాస్కరరావు సెక్రటరీ లోగిశ గణేష్ ఆద్వర్యంలో గౌరవనీయులు బొత్స సత్యనారాయణ ఆయురారోగ్యాలతో బయట పడాలని తలపెట్టిన శ్రీ వరాహ లక్ష్మీ నృసిహస్వామి సన్నిధి కొండదిగువ తొలిపావంచ వద్ద పూజలు జరిపించినారు. ఈ కార్యక్రమానికి శిడగమ్ సన్యాసిరావు(సన్నీ) లండ వెంకటరరావు, కోరాడ వరం బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



భీమునిపట్నం : జివియంసి భీమిలీ జోన్ 1వ వార్డ్ తగరపువలస ఫుట్ బాల్ గ్రౌండ్ లో కె పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిధిగా జీవీఎంసీ 1వ వార్డ్ వై సి పి సీనియర్ నాయకులు మాజీ కౌన్స్ లర్ అక్కరమాని. రామునాయుడు టోర్న మెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లా డుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు ఆంధ్ర రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు లు క్రీడలకు పెద్ద పీట వేస్తూ గ్రామ స్థాయి నుంచి క్రీడాకారులు కు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి.విజయకుమార్, 1వ వార్డ్ అధ్యక్షుడు వెంపాడ వెంకటరమణ రెడ్డి మరియు టోర్నమెంట్ నిర్వాహకులు పందిరి సునీల్, సిరిగిడి. మురళి,చిట్టి, జీవా, జయరాం, తది తరులు పాల్గొన్నారు.

## 'అమ్మ'.. 'అనాధ' కాదు.. అనాధ తల్లులకు అండగా..

# వివేకానంద సంస్థ



విశాఖపట్నం : బిడ్డలు భారంగా భావించి వదిలించుకున్న.. 'అమ్మ'లు..'అనాధ'లు కారని, వారికి అండగా.. వివేకానంద సంస్థ ఉంటుందని అధ్యక్షుడు సూరాడ అప్పారావు స్పష్టం చేశారు. వివేకానంద అనాధ ఆశ్రమంలో..ఆశ్రయం పొందుతున్న 76 ఏళ్ల అమలాపురం భారతమ్మ పుట్టినరోజు వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయి తినిపించి, సేవా కార్యక్రమాలు కార్యక్రమాలు చేపట్టి ఆమె పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపారు. వృద్ధులకు, పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. 9 ఏళ్ల క్రిందట ఆమెను ఆమె కుమారులే శ్రీ కనక మహాలక్ష్మి దేవ స్థానం వద్ద వదిలేసి వెళ్ళిపోయారు. అప్పటినుంచి ఆమెకు..వివేకానంద అనాధ ఆశ్రమమే బిడ్డగా మారింది. వివేకానంద సంస్థలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులందరిని సంస్థ సభ్యులు సొంత తల్లి దండ్రుల్లా చూసుకుంటున్నారు. వారి కోసం అనేక వినోద సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు. ప్రతీ ఏడాది వృద్ధులను.. ఆధ్యాత్మిక, విహార యాత్రలకు తీసుకెళ్తారు. కాశీ, రామేశ్వరం, తిరుపతి, కలకత్తా, పంచారామాలు, గాయ, బుద్ధగయ, త్రివేణి సంగమం, వారణాసి, భద్రాచలం, విజయవాడ మొదలైన పుణ్యక్షేత్రాలను తీసుకువెళ్లి వారికి ఆత్మ సంతృప్తిని కలిగిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమవాసులు ఉమాదేవి సుజాత రత్న పాల్గొన్నారు.



విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేసిన 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు

# ప్రముఖ శిల్పి పీలా రమేష్‌కు 'కన్నీటి' వీడ్కోలు



అంతిమయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

అనకాపల్లి : యువ శిల్పి పీలా రమేష్ అంత్యక్రియలు గురువారం గవరపాలెం శ్మశానవాటికలో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన అంతిమయాత్ర ఊరేగింపు మూడు గంటల పాటు సాగింది. కిలోమీటరు పొడవున సాగిన ఈ అంతిమయాత్రలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొవడం విశేషం. పూలవర్షం కురిపిస్తూ రమేష్ అమర్ రహే అంటూ యువకులు నినాదాలతో హోరెత్తించారు. గవరపాలెం ప్రజలకు తలలో నాలుకలా ఉండే రమేష్ అకాల మరణ వార్తను మహిళలు సైతం జీర్ణించుకోలేక పోయారు. పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఈ అంతిమయాత్రలో పాల్గొవడం రమేష్‌కు ఉన్న మంచితనాన్ని సూచిస్తుంది. రమేష్ ఇంటి దగ్గర నుండి ప్రారంభమైన ఈ యాత్ర గవరపాలెంలోని ప్రధాన వీధులు గుండా సాగింది. గవరపాలెంకు ప్రతిష్టాత్మకంగా రమేష్ రూపొందించిన కైలాసగిరి పార్వతీ, పరమేశ్వరులు భారీ విగ్రహం వద్ద ఈ అంతిమ యాత్ర చాలా సేపు ఆగి మౌనం పాటిస్తూ రెండు నిమిషాలు సంతాపసభను నిర్వహించారు. అనంతరం స్మశానవాటికకు తీసుకువెళ్లి ఘనంగా వీడ్కోలు పలికారు. వైసిపి నాయకులు దాడి జయవీర్, కొణతాల మురళీకృష్ణ, కొణతాల సంతోషి అప్పారావు నాయుడు, కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీష్ , మాజీ ఎంపిపి కొణతాల బాబూరావు, గవరపాలెం కనకదుర్గ ఆలయ కన్వీనర్ పి.వి.రమణ, శిల్పి కళాకారుల సంఘం అధ్యక్షులు పరమేశ్వరరావు, పార్టీలకు రహితంగా అందరు నాయకులు వచ్చి రమేష్‌కు నివాళులు అర్పించారు.

## ఈనెల 18న విశాఖ బీచ్‌లో

# ఇండియా ఫ్రీడం రన్ ర్యాలీ కార్యక్రమం



విశాఖపట్నం : ఆజాద్ కీ అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీ ఉదయం విశాఖ పట్నం బీచ్ రోడ్ లో తలపెట్టిన ఇండియా ఫ్రీడం రన్ ర్యాలీ లో విశాఖ యువత మరియు ఉత్సాహవంతులు పాల్గొనాలని నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ జీ.మహేశ్వర రావు కోరారు.గురువారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం,క్రీడా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా చేస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,ఎమ్మెల్సీ పీ.వీ.ఎన్ మాధవ్,ఏ యూ ప్రొఫెసర్ కృష్ణ మోహన్ లు పాల్గొంటారని తెలిపారు. కేంద్ర యువజనవ్యవహారాలు మరియు క్రీడల శాఖ మంత్రులు అనురాగ్ ఠాకూర్ మరియు నితీష్ ప్రమినిక్ లు ఆగష్టు 13 న దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతీ జిల్లాలోని 75 గ్రామాలలో 02 -10 -2021 వరకు ఈము కార్యక్రమం జరుగుతుందని మహేశ్వర రావు తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడున్నర కోట్ల మంది యువత ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు.

విశాఖ యువత మరియు ఉత్సాహ వంతులు ఈ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో ఏ ఓ రాంప్రసాద్,ఎన్ ఎస్స్ ఎస్స్ జాతీయ అవార్డు గ్రహీత లీలాప్రసాద్ లు పాల్గొన్నారు.

## బాప్టిస్టు సంఘాలకు సంబంధము లేని కొందరు వ్యక్తులు నాయకులమని చేస్తున్న


# మోసపూరితమైన ప్రకటనలో వాస్తవం లేదు : సిబిసియస్‌సి కన్వీనర్ పాల్స్




విశాఖపట్నం : సి.బి.సి.యన్.సి. ఆస్తుల పరిరక్షణ అనే ముసుగులో సి.బి.సి.యన్.సి, విశాఖపట్టణం బాప్టిస్టు సంఘాలకు సంబంధములేని కొందరు వ్యక్తులు నాయకులమని చేస్తున్న మోసపూరితమైన ప్రకటనలో వాస్తవం లేదని సి.బి.సి.యన్.సి. క్రైస్తవ సంఘాల కన్వీనర్ పి. పాల్స్ తెలిపారు. గురువారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సి.బి.సి.యన్.సి ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నట్లు నమ్మించి అక్కడ ఉన్న వ్యక్తుల నుండి ఆర్థిక స్వలాభం పొందేందుకు చేసే ప్రయత్నంలో భాగంగా దుష్ప్రచారానికి పూనుకున్నారని తెలిపారు. సి.బి.సి.యన్.సి సభ్యులు కాదని కోర్టు కూడా ధ్రువీకరించిందని తెలిపారు. రెవరెండ్ కె. డానియల్ గాంధీ ఈయన సి.బి.సి.యన్.సి.చర్చిలో గత 40 సంవత్సరాల నుంచి పాస్టర్‌గా పనిచేస్తూ ప్రస్తుతం ఆర్.యస్.జాన్ తొత్తుగా వ్యవహరిస్తూ జరుగుతున్న అరాచకాలకు సూత్రధారిగా వహిస్తున్నారని, సి.బి.సి.యన్.సి.లో ఆస్తుల అమ్మకం, గ్రూపులుగా సి.బి.సి.యన్.సి. విడిపోవడానికి ప్రధాన సూత్రధారుడుగా పని చేస్తున్నట్లు ఆరోపించారు. సక్రమంగా నిర్వహిస్తున్న సి.బి.సి.యన్.సి.లో బురద జల్లితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ కె ఇమ్మానియేల్, క్రైస్తవ సంఘాల కార్యదర్శి జి. సురేష్ కుమార్, ప్రెసిడెంట్ దొరబాబు, కోశాధికారి జి. రాజేశ్వరి, అటార్నీ భాస్కర్, సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

## శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో

# ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు



సింహాచలం: శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆలయ వైధికులు గురువారం నాడు ఘనంగా ప్రారంభించారు ఈ ఉత్సవాలు శ్రీస్వామివారి తిరు పవిత్రోత్సవములు ప్రారంభ మై 20వ తేదీన ఏకాంత స్నపనంతో పవిత్ర ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. ఈ కాలంలో ఉదయం ఆరాధన తర్వాత విశేషమైన హోమాలు పూర్ణాహుతి జరుగుతాయి. పవిత్ర అలంకృతుడైన స్వామిని సేవిస్తారు. భక్తులు స్వామి అనగ్రహం పొందుతారని వైదికులు తెలిపారు ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయ కళ్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు

# పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు కి ఘన సన్మానం



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో బుధవారం జరిగిన న్యూ ప్రెస్ క్లబ్ ప్రింట్ మరియుఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేకపోయిన పరవాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు కి, వైసీపీజిల్లా యువజన విభా గం కార్యదర్శి సుందరపు శ్రీనివాస్ కి పరవాడ యూనిట్ అధ్యక్షులు లాలం కృష్ణారావు, కార్యదర్శి పైల సన్యాసినాయుడు,గౌరవ అద్యక్షులు పరవాడ జగదీశ్వరరావు చేతులు మీదగా గురువారం అయన స్వగ్రహంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు మాతృమూర్తి కన్స్ట్రక్షన్స్ అధినేత సుందరపు శ్రీనువాస్ మాట్లడుతూ సమాజానికీ జర్నలిస్టులు సేవలు ఎంతో అవసరమనీ అన్నారు. నేటీ సమాజంలో గౌరవ వేతనం లేకుండా ప్రజలుకు ప్రభుత్వానికి మద్య వారిధిలా పనిచేసేది ఒక్క జర్నలిస్టులే అని అన్నారు.పరవాడ న్యూప్రెస్ క్లబ్ సేవలును కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజాన సత్యం, పాల సంఘం మాజీ ప్రెసిడెంట్ కూండ్రపు చినబాబు, మళ్రాపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

## పరవాడ సెక్షన్ ఏపీ ట్రాన్స్ కో ఎఇ శేషసాయి



పరవాడ : నేడుపలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందిఅని ఎపిడిసియల్ పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి తెలిపారు.గురువారం అయన విజయబాను ప్రతినిధితో మాట్లడుతూ నేడు ఉదయం పదిగంటలునుండి మద్యహ్నం రెండుగంటలు వరుకు 220కెవి ,132కెవి మరియు 33కెవి పనులో బాగంగా వైర్లుకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలును తొలిగిస్తామనీ తెలిపారు. దీంట్లో బాగంగా పరవాడ, వెన్నలపాలెం, ఇ.బోనంగి, భరణికం, తాణాం, గొర్లివానిపాలెం,రావాడ, పి.బోనంగి, కలపాక, దేశపాత్రునిపాలెం, వాడ చీపురుపల్లి, నాయుడు పాలెం, ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం, దోసూరు పలుప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఎర్పడుతుంది అని అన్నారు. కావున వినియోగదారులు గమనించాలి అని ఎఇ శేషసాయి తెలిపారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

## జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు



విశాఖపట్నం : పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు వ్యాపించవని జివిఎంసి కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు తెలిపారు. గురువారం ఆయన ఆరవ జోన్ 75వ వార్డు పరిధిలోని పెద్ద గంట్యాడ పరిసర ప్రాంతాలలో జోనల్ కమిషనర్ శ్రీధర్, వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మి భాయితో కలసి పర్యటించారు. వార్డులో డెంగ్యూ నమోదైన డి. ఈశ్వర రావు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. వారికి వ్యాధిపై తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ కేసు నమోదైన పరిసరాలలో ఎబెట్ ద్రావణం దగ్గరుండి పిచికారి చేయించారు. హాట్ స్పాట్ లను గుర్తించి, ఆయా ప్రాంతాలలో ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని మలేరియా ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసికోవాలని, ఇంటిలోనూ, పరిస రాలను డ్రై గా ఉండే విధంగా చూసుకోవాలని సూచిం చారు. డెంగ్యూ, మలేరియాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, శుక్రవారం సీజనల్ వ్యాధులపై పెద్ద ఎత్తున మలేరియా సిబ్బంది, యుసిడి సిబ్బంది, వార్డు సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లుతో కలసి అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. డోర్ టు డోర్ తడి-పొడి చెత్తను ప్రతీ రోజు సేకరించాలని, కాలువలలో వ్యర్థాలను తొలగించాలని, రోడ్డును శుభ్రపరచి, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

ఈ పర్యటనలో శానిటరీ సూపర్వైజర్ రామా రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలపై

# హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును స్వాగతిస్తున్నాం

## - రాష్ట్ర శిష్ట కర్ణాల కార్పొరేషన్ చైర్పర్సన్ కంఠిమహంతి అనూష పట్నాయక్



విశాఖపట్నం : పరిషత్ ఎన్నికలకు పట్టిన గ్రహణం వీడిందని, హై కోర్ట్ డివిజన్ బెంచ్ తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ చైర్పర్సన్ అనుష పట్నాయక్ అన్నారు. రామ్ నగర్ లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారనడానికి హైకోర్టు తీర్పు ఉదాహరణ అన్నారు. వైసీపీ హయాంలో శిష్టకరణాలు అందరికీ పూర్తి న్యాయం చేసేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని చెప్పారు. ఎవరికీ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కె మహంతి మాట్లాడుతూ ఏపీలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామమన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగిందన్నారు. ఈ ఎన్నికల బరిలో ఉన్న వైసిపి అభ్యర్థులంతా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ పట్నాయక్, వైసిపి విశాఖ జిల్లా పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ, శశిధర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### 35వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో

# ఎంపీ ఎంవివి సత్యనారాయణకు ఘన సన్మానం



విశాఖపట్నం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఏం వి వి సత్యనారాయణ జన్మదిన శుభ సందర్భంగా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 35వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ పార్టీ కార్యాలయం నందు ఎంపీకి శాలువాతో సన్మానించి, గజమాలతో సత్కరించి, తదుపరి భారీ కేక్ కటింగ్ చేయించి అనంతరం వృద్ధులకు ఎంపీ గారి చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో 35వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని జయప్రదం చేసినారు.

# అనాధ పిల్లలను దత్తత తీసుకోవడం అభినందనీయం

## - మహిళా కమిషన్ సభ్యురాలు జయశ్రీ



మాధవధార : విశాఖపట్నం లోని ఆర్ & బీ జంక్షన్ దగ్గర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి బాలల సంరక్షణ గృహాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మెంబర్ జయశ్రీ మరియు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అనాధలైన పిల్లలను మరియు తల్లిదండ్రులు కానీ విడిచిపెట్టేసి నా పిల్లలను ,తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను దత్తత కావలసిన వారికి పిల్లలు లేని వారికి పిల్లలకు మంచి కుటుంబాన్ని ఏర్పాటు చేస్తున్నటువంటి బాలల సంరక్షణ వారిని జయశ్రీ ఎంతో మెచ్చుకున్నారు .చాలా చక్కని వాతావరణంలో పిల్లల సంరక్షిస్తున్న ఆమె కొనియాడారు వారికి కావలసిన వసతులను సమకూర్చి తనవంతు సహకారాన్ని కూడా అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ల యువశ్రీ ,మెట్ట దమయంతి, వాసుపల్లి మసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, పేడాడ నర్సింగరావు మరియు యువ నటుడు దీపక్ సరోజ్. .ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# హౌసింగ్ రుణాలు తీసుకున్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్

కల్పిస్తుంది. వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా దాదాపు 46 లక్షలమందికిపైగా లబ్ధి పొందుతారు. పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులైన అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీ కింద రూ.35వేల చొప్పున రుణాలు అదనపు ఆర్థిక సహాయం కింద రుణాలు తొలి దశలో 15,60,227 ఇళ్ల నిర్మాణం ఇళ్లపట్టాలు, ఇళ్ల నిర్మాణం రూపేణా అక్కచెల్లెమ్మల ఒక్కొక్కరి చేతిలో దాదాపు రూ.4-5 లక్షల ఆస్తి దీనిపై 3 శాతం స్వల్ప వడ్డీకి రుణాలు మిగతా వడ్డీని భరించనున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం 3. నవరత్నాల అమలులో మరో కార్యక్రమం రెండో విడత ఆసరాకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ 2021-22 గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాలకు ఆసరా వర్తింపు నేరుగా మహిళల చేతిలో పెట్టనున్న ప్రభుత్వం ఏప్రిల్ 11, 2019 నాటికి బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా రుణాల మొత్తాన్ని నాలుగు విడతల్లో అందిస్తామంటూ హామీ మొత్తంగా రూ. 27,168.83 కోట్లను 4 దఫాలుగా అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్న ప్రభుత్వం ఈ డబ్బును మహిళల సుస్థిర ఆర్థిక ప్రగతికి వినియోగించేలా పలు బహుళజాతి, పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని ఉపాధి మార్గాలు చూపుతున్న ప్రభుత్వం ఇప్పటికే ఒక విడత ఆసరా చెల్లింపు దాదాపు 8లక్షలకు పైగా గ్రూపులకు రూ.6,318 కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల చేతిలో పెట్టిన ప్రభుత్వం, రెండో విడతలో రూ.6,470 .76 కోట్లను చెల్లించనున్న ప్రభుత్వం, వీటిని అన్‌ఇంకబర్డ్ ఖాతాల్లో వేయనున్న ప్రభుత్వం రెండేళ్లలో ఒక్క ఆసరా ద్వారానే రూ.12,788 కోట్లకుపైగా ఖర్చుచేసిన ప్రభుత్వం, మొదటి విడతలో సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన గ్రూపులకు రెండు విడతలూ కలిపి ఒకే సారి ఇవ్వనున్న ప్రభుత్వం

ఆసరా, చేయూతలపై మహిళల్లో అవగాహన, చైతన్యానికి, సాధికారిత దిశగా అడుగుల వేయించే మార్గంలో చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేసేందుకు 10రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్న ప్రభుత్వం, ఆస్పత్రులు, స్కూళ్లలో చేపడుతున్న నాడు - నేడు కార్యక్రమాలకు సహాయం అందించిన దాతల పేర్లు పెట్టేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- దీనికి సంబంధించిన విధివిధానాలకు కేబినెట్ అంగీకారం
- కనెక్ట్ టు ఆంధ్రా కార్యక్రమం కింద నాడు - నేడు కోసం ముందుకు వచ్చిన దాతలు
- రూ. 50 లక్షలు ఇస్తే శాటిలైట్‌ఫౌండేషన్ స్కూలుకు పేరు, రూ.1 కోటి దానం చేస్తే ఫౌండేషన్ స్కూలుకు, రూ.3 కోట్లు ఇస్తే హైస్కూల్‌కు దాతల పేర్లు
- రూ.1 కోటిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, రూ. 5 కోట్లు ఇస్తే సీహెచ్‌సీకి, రూ.10 కోట్లు ఇస్తే ప్రాంతీయ ఆస్పత్రికి దాతల పేర్లు పెడతామన్న ప్రభుత్వం
- ఒక కాలేజీలో కాని, స్కూళ్లోకాని క్లాస్‌రూం, అదనపు క్లాస్‌రూం, హాస్టల్, లైబ్రరీ, గ్రామంలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి అయ్యే ఖర్చును నూటికి నూరుశాతం దానం చేస్తే సంబంధిత నిర్మాణాలకు 20 ఏళ్లపాటు దాతల పేర్లు పెడతామంటూ విధివిధినాల్లో పేర్కొన్న ప్రభుత్వం

**5.డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ 1940 చట్టం సవరణకు కేబినెట్ ఓకే**

- కల్తీలు, నకిలీలను అడ్డుకునేందుకు చట్ట సవరణ
- తప్పిదాలకు పాల్పడితే లైసెన్స్‌ల రద్దు, భారీ జరిమానాలు

6.విశాఖ జిల్లా అరుకు మండలం మజ్జివలస గ్రామంలో ఏకలవ్య మోడల్‌స్కూల్ నిర్మాణం కోసం 15ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజన సంక్షేమ శాఖకు బదలాయించేందుకు కేబినెట్ ఓకే

7. చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం, యాదమర్రి గ్రామంలో 2.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఐఓసీఎల్, టెర్మినల్ నిర్మాణం కోసం ఎకరా రూ.30లక్షల చొప్పున కేటాయించేందుకు కేబినెట్ ఓకే 8. వైయస్సార్ జిల్లా, రాయచోటి మండలం మాసాపేట గ్రామంలో యోగివేమన యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటుకోసం 53.45 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం. 9.గుంటూరు వెస్ట్ మండలం అడవి తక్కెళ్లపాడులో షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కోసం 2 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎకరా రూ.1.2కోట్లకు ఇచ్చేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

10. గుంటూరు జిల్లా చిలకలూరి పేట మండలం ఎడవల్లిలో 223 ఎకరాల భూమి ఏపీఎండీసీకి కేటాయింపు. 11. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ మున్సిపాల్టీ పరిధిలో 31 సెంట్లను కమ్యూనిటీ హాలు, విద్యాసంస్థ నిర్మాణానికి మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయిస్తూ నిర్మాణం.12. శ్రీశైలంలో శ్రీశైల జగద్గురు పండితారాధ్య సేవాసమితి ట్రస్ట్‌కు 10 ఎకరాల భూమి 33 ఏళ్ల లీజుకు

- గజం రూ.10ల చొప్పున కేటాయింపు ప్రతి మూడేళ్లకు 30శాతం పెరగనున్న లీజు
-స్కూల్, అన్నదాన సత్రం, ఆస్పత్రిల నిర్మాణానికి భూమి కేటాయింపు.

13.ఏపీ ఫాస్టర్ కేర్ గైడ్‌లైన్స్ 2021కి కేబినెట్ ఆమోదం

- జువనైల్ జస్టిస్ చట్టం 2015 కింద మార్గదర్శకాలు
-తల్లిదండ్రులు శారీరక, మానసిక అనారోగ్యంతో ఉండి, పిల్లల సంరక్షణ చేపట్టలేని స్థితిలో ఉన్న వారి పిల్లలను సంరక్షకులకు అప్పగించే విషయంలో మార్గదర్శకాలు
- సంరక్షకుల సమర్థత, ఉద్దేశం, సామర్థ్యం, పిల్లల సంరక్షణ లో వారి అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలంటున్న మార్గదర్శకాలు

14.నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు మైక్రోసాఫ్ట్ కార్యక్రమానికి కేబినెట్ ఆమోదం

- దాదాపు రూ.30.79 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో 40 సర్టిఫికేషన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్న మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
- ఈ ప్రాజెక్ట్ అమలుకు మానిటరింగ్, ఎవల్యూషన్ కమిటీని కూడా ఏర్పాటుచేయనున్న ప్రభుత్వం

15.రాయలసీమ కరవు నివారణ లో భాగంగా హంద్రీనీవా సుజలస్రవంతి ఫేజ్%--%2లో భాగంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌ను 79.6 కి.మీ. నుంచి 220.35 కి.మీ వరకూ రూ.1929 కోట్లతో విస్తరించనున్న పనులకు ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలనుంచి మినహాయింపునకు కేబినెట్ ఓకే

- అత్యంత కరవు పీడిత ప్రాంతాలైన తంబళ్లపల్లి, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో తాగునీటి కల్పనే లక్ష్యం.

16.ఇక మైనార్టీ వర్గాలకూ సబ్ ప్లాన్

- చారిత్రక నిర్ణయమని ప్రశంసించిన కేబినెట్
- ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు మైనార్టీలకు సబ్‌ప్లాన్
- సూత్ర ప్రాయ నిర్ణయానికి కేబినెట్ ఆమోదం

-17. వైయస్సార్ జిల్లా కాశినాయన మండలంలో లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

- ఒక ఎస్సై, ఇద్దరు ఏఎస్సైలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 21 మంది కానిస్టేబుళు ,, 5 అవుట్‌సోర్సింగ్ పోస్టులు, 2 డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇద్దరు డ్రైవర్లు, ఒక స్వీపర్ పోస్టు మంజూరు

18. సీఐడీ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ హెూంగార్డు పోస్టులు మంజూరుకు కేబినెట్ ఆమోదం 19. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం తొగరాం గ్రామంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ మంజూరుకు కేబినెట్ ఆమోదం

20. ఏపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

- ఏడాది కాలానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.1.5 కోట్లు
-రాష్ట్రంలో సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కృషిచేయనున్న ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ
- తొలిసారిగా రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ సేవలు
- గతంలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ కోసం దూరాభారంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి
- తాజా నిర్ణయంతో రాష్ట్రంలోనే ఆర్గానిక్ సర్టిఫికేషన్

21.రాష్ట్రంలో ఖరీఫ్ సాగుపై కేబినెట్‌కు వివరాలు అందించిన అధికారులు

- ఇప్పటివరకూ 84శాతం విస్తీర్ణంలో సాగు
- సాధారణ వర్షపాతం 462.7 మి.మీ. కాగా, ఇప్పటివరకూ 504.9 మి.మీ వర్షపాతం నమోదు
- 9.1శాతం అధికంగా వర్షపాతం నమోదు

# టిటిడి పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులుగా నాగార్జున రెడ్డి



తిరుపతి : పోరుమామిళ్ళ పట్టణానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,ముఖ్యనేత పోతిరెడ్డి నాగార్జునరెడ్డిని టిటిడి పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం నాగార్జునరెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో జెడ్పీటీసీ, ఎంపీపీ,ఎంపీటీసీగా కూడా పోరుమామిళ్ళ ప్రజలు ఆయనను ఆదరించారు. ఆయనది మొదటి నుంచి కూడా రాజకీయ కుటుంబం, తల్లిగారైన కృష్ణమ్మ వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ గా పనిచేయడం జరిగింది. అక్క శారదమ్మ జెడ్పీటీసీగా పనిచేశారు. ఇప్పుడు నాగార్జున రెడ్డిని టిటిడి పాలకమండలి ప్రత్యేక గౌరవ ఆహ్వానితులుగా నియమించడంతో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు, నాయకులతో బాటు పోరుమామిళ్ళ, ప్రాంత ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు పటాకులు కాల్చి పండుగ వాతావరణాన్ని తలపించారు. అందరూ నాగార్జున రెడ్డికి అభినందనలు తెలియచేస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాకుటుంబంపైన వున్న నమ్మకంతో, అభిమానంతో పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈఅవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, పార్లమెంట్ సభ్యులు వైయస్.అవినాష్ రెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు. ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎంపీ ఎంవీవీ జన్మదిన వేడుకలు

## - ఎంపీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

## - స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ

## - అభిమానులు, కార్యకర్తల నడుమ ఘనంగా వేడుకలు



విశాఖపట్నం : విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఎంపీ కార్యాలయంలో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి.పార్టీ క్యాడర్ తో పాటు ఎంవీవీ అభిమానులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. స్వయంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. వైఎస్ఆర్‌సిపి నాయకులు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంపీగా ఎంవీవీ సత్యనారాయణ విశాఖకు విలువైన సేవలు అందిస్తున్నారని చెప్పారు.ఇక్కడి సమస్యలను ఢిల్లీ స్థాయిలో తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ అఃదరి మన్ననలు పొందారని, ప్రజల దీవెనలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారుఅనంతరం అభిమానుల మధ్య బర్త్ డే కేక్ కట్ చేసి పార్టీ నాయకులతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ తనపై అభిమానం చూపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు చేరువ చేసేలా కృషి చెయ్యాలని నాయకులను కోరారు. తనకు ఎంపీగా అవకాశం కల్పించిన సీఎం జగన్ కు, విశాఖ వాసులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.

ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఎస్ కోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కెకెరాజు , తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, వియంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి,





విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట రావు, విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ, 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్,తో పాటు నగరంలోని ముఖ్య నాయకులు,జీవీఎంసీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పెద్దఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేదలకు వృద్ధులకు చీరలు పండ్లు పంపిణీ చేశారు.

# నేడు వ్యాక్సినేషన్ మెగా డ్రైవ్

## - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 72 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు 400 సచివాలయాలలో నేడు అనగా తేది.17-09-2021న(శుక్రవారం) కోవాక్జిన్ మరియు కోవిషీల్డ్ వ్యాక్సినేషన్లు వేయబడునని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. కావున అందరు జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేక అధికారులు ఎఎంఒహెచ్‌ల లు, శానిటరీ సూపర్వైజర్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. ముఖ్యంగా 18 సం..రాలు పైబడిన వారు, గర్భిణీ స్త్రీలు, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు ఉన్న తల్లులకు, టీచర్స్ కు వ్యాక్సినేషన్ వేయించాలని, అర్హత కలిగిన వారందరూ



మొదట మరియు రెండువ డోస్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు. కోవిడ్ నిబంధనలు పాటించి అందరూ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని కమిషనర్ తెలిపారు.

# మహిళా రక్షణ కోసం చట్టాలు మరింత పటిష్టం చేయాలి



విశాఖ సిటీ : విశాఖపట్నం పోలీస్ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా తో క్యాంపు కార్యాలయం లో బేటీ అయిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ జయశ్రీ మరియు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. ఈ సందర్భంగా పలు సమస్యలు పై చర్చించారు. మహిళల మీద జరుగుతున్నా దాడులపై కూలంకషంగా చర్చించడం జరిగింది. బాలికల మీద మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు గురించి వాటిని అరికట్టడానికి వారు తీసుకోవాల్సిన నిర్ణయాల గురించి, మహిళా కమిషన్ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. మహిళల రక్షణ కోసం చట్టాలు మరింత పటిష్టం చేయాలని కమిషనర్ చెప్పడం జరిగింది.

# ఆత్మీయ సమావేశంలో కెకె.రాజు కు సత్కారం..



మాధవదార : జీవీఎంసీ 51 వ వార్డు పరిధి ఉడా కోలని ఉడా కమ్యూనిటీ హాల్ లో మాధవదార,ఉడా కోలని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు ముఖ్య అతిథిగా హజరయ్యారు.

ఈమేరకు సమావేశానికి హజరైన ఆయనకు అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, మాధవదార, ఉడా కోలని రెసిడెన్షియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ ను విజయవంతం చేయాలి

విశాఖపట్నం : మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ ను గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో శత శాతం వ్యాక్సినేషన్ నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబరు నుండి జిల్లా స్థాయి నియోజక వర్గ ప్రత్యేక అధికారులు , ఎం .పి.డి.ఓ.లు , వైద్య, మున్సిపల్ అధికారులు, ఎ.యు. రిజిస్ట్రార్, కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్ లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ పై నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సిందిగా ఆదేశాలను జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ లో పని చేస్తున్న మెడికల్, పారా మెడికల్, ఎ.ఎన్.ఎం , ఆశా, పార్మాసిస్టు, సెక్రటేరియట్ సిబ్బంది అందరికి తన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని జిల్లా లో ఈ సారి కూడా అధిక మొత్తంలో వ్యాక్సినేషన్ నిర్వహించి మొదటి స్థానానికి తీసుకు రావాలని ఆశిస్తున్నానన్నారు. గతంలో రెండు సార్లు జరిగిన వ్యాక్సినేషన్ ప్రక్రియలో 18-45 సంవత్సరాలు కేటగిరిలో 50 శాతం మాత్రమే వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని, 17వ తేది శుక్రవారం జరిగే మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ 1.5 లక్షల నుండి 2 లక్షల వరకు లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పి.హెచ్.సిలు, సి.హెచ్.సిలు, కోవిడ్ వ్యాక్సినేషన్ కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది మొత్తం మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ లో విధులను నిర్వహించాల్సిందిగా ఆదేశించారు.

# నగరానికి చేరుకున్న పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ



విశాఖపట్నం : విశాఖ, పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ మూడు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ నుంచి గురువారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ కమిటీలో లోక్ సభ సభ్యులు 20మంది, రాజ్యసభ సభ్యులు పదిమంది వచ్చారు. విమానాశ్రయం నుంచి నేరుగా నోవాటెల్ కు చేరుకున్నారు. 17 వ తేదీన నేవల్ డాక్ యార్డ్ , విశాఖ పోర్టును సందర్శించనున్నారు. రాత్రి 7 గంటలకు ది పార్క్ హోటల్ లో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని. 18 న ఎండా డలోని దిశ పోలీసు స్టేషన్‌ను సందర్శించి . అక్కడ మహిళా పోలీసులతో సమావే శమవుతారని తెలిపారు.

# పరిష్కార దిశగా 6వ వార్డ్ సమస్యలు



మధురవాడ : జీవీఎంసీ పరిధిలోని ఆదర్శ వార్డు గా 6 వార్డును తీర్చిదిద్దుతామని వార్డు కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా ఆమె గురువారం పీఎం పాలెం లోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ రత్నగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో పాడైపోయిన రహదారులు, కాలువలు పరిశీలించామని వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు అలాగే బీ 2 కాలనీలో రహదారులు, శానిటేషన్ లాంటి మౌలిక వసతులు మెరుగు పరిచేలా చర్యలు చేపట్టామన్నారు అలాగే మరో 15 రోజుల్లో పూర్తి స్థాయి నీటి సదుపాయాన్ని కాలనీ వాసులకు అందించనున్నామని అలాగే గత కొంత కాలంగా కోలోనివాసులు ఎదుర్కుంటున్న గెడ్డ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి రాము, వర్క్స్ ఏఈ, వాటర్స్ ఏఈ శ్రీహరి, విద్యుత్ శాఖ ఏఈ నరేష్ కుమార్, వైసిపి వార్డు అధ్యక్షుడు అప్పలరాజు,

రోసి రెడ్డి, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ, పిళ్ళా సత్యనారాయణ, జహానారే, మంచు లోహిత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పరిశ్రమకు ఎంవీవీ సేవలు అవసరం



విశాఖపట్నం : ఎంపీ గా, నిర్మాతగా ఎంవీవీ సత్యనారాయణ కళారంగాని ప్రోత్సహిస్తూ, కళాకారులకు అండగా ఉంటున్నారని ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (ఏపీ మా) సభ్యులు పేర్కొన్నారు. గురువారం ఎంపీ, నిర్మాత ఎంవీవీ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా లాసన్స్ బే కాలనీలో ఏపీ మా సభ్యులు ఆయన్ను కలిసి దుశ్శాలువ తో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ విశాఖలో కళాకారులకు అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో చిత్ర పరిశ్రమని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ నెల 17న ఆయన నిర్మించిన గల్లీ రౌడీ చిత్రం మంచి విజయం సాధించి, ఉత్తమ నిర్మాతగా ఎదగాలని ఏపీ మా సభ్యులు ఆకాంక్షించారు. ఎంవీవీ ని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ మేయర్, వైసీపీ నాయకులు దాడి సత్యనారాయణ, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏఎం ప్రసాద్, అధ్యక్షుడు కృష్ణకిషోర్, ఉపాధ్యక్షుడు రవితేజ, కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్ యాదవ్, నటులు నిర్మల్ భాను, ఎస్ ఎఫ్ ఎక్స్ ఫిల్మ్ స్టూడియా శ్యామ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కె.చంద్రమోహన్ , ఎల్. ప్రవళిక తదితరులు ఉన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com